'స్థానిక' రిజర్వేషన్లు ఖరారు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలకు సంబంధించి సర్పంచ్‌లు, మండల ప్రాదేశిక స్థానాల రిజర్వేషన్లను శనివారం కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశాల మేరకు అధికారులు ప్రకటించారు.

ఊర్కొండలో..

ఊర్కొండ: 5 ఎంపీటీసీ స్థానాలకు గాను ఊర్కొండ – బీసీ(మహిళ), ఊర్కొండ పేట –జనరల్, మాదారం – ఎస్సీ (మహిళ), రాచలపల్లి – ఎస్సీ, జకినాలపల్లి –బీసీ, రాంరెడ్డిపల్లి –బీసీ ఖరాలు అయ్యాయి.

బిజినేపల్లి (సర్పంచులు)

లింగసానిపల్లి – బీసీ (జ), వసంతాపూర్ – బీసీ (జ), కారుకొండ – జనరల్ (మ), గుడ్లనర్వ – ఎస్సీ (మ), వట్టెం – బీసీ (జ), వెల్గొండ – బీసీ (మ), మంగనూర్ – బీసీ (జ), గౌరారం – బీసీ (జ), లట్టుపల్లి – జనరల్ (మ), గంగారం – బీసీ (మ), పోలెపల్లి – ఎస్సీ (జ), మహదేవునిపేట – బీసీ (మ), శాయిన్‌పల్లి – ఎస్సీ (జ), మమ్మాయిపల్లి – జనరల్, అల్లీపూర్ – జనరల్, నందివడ్డెమాన్ – జనరల్ (మ), సల్కర్‌పేట – జనరల్, ఖానాపూర్ – బీసీ (మ),పాలెం – ఎస్సీ (జ), బోయాపూర్ – జనరల్ (మ), వెంకటాపూర్ – బీసీ (జ), రాంరెడ్డిపల్లి – ఎస్టీ (మ), బిజినేపల్లి – ఎస్సీ (మ), బోరుసుగడ్డతండా – ఎస్టీ (మ), చిన్నపీరుతండా – ఎస్టీ (జ), గౌరారంతండా – ఎస్టీ (జ), కల్వకుంట తండా– ఎస్టీ (మ), భీమ్యాతండా – ఎస్టీ (జ), మిత్యా తండా – ఎస్టీ (జ), నక్కల చెరువుతండా– ఎస్టీ (మ), పెద్దతండా– ఎస్టీ (జ), ఉడ్గులకుంట తండా – ఎస్టీ (మ), వసురాంతండా – ఎస్టీ (మ), ఎర్రకుంటతండా– ఎస్టీ (జ), కారుకొండతండా– జనరల్

ఎంపీటీసీ స్థానాల(21) వివరాలు ఇలా..

బిజినేపల్లి 1 – జనరల్ (మ), బిజినేపల్లి 2 – బీసీ (జ), మంగనూర్ 1 – బీసీ (జ), మంగనూర్ 2 – బీసీ (మ), లట్టుపల్లి 1 – బీసీ (జ), లట్టుపల్లి 2 – జనరల్ (మ), గంగారం 1 – బీసీ (మ), గంగారం 2 – జనరల్ (జ), నందివడ్డెమాన్ 1 – బీసీ (మ), నందివడ్డెమాన్ 2 – జనరల్, పాలెం 1 – జనరల్ (మ),పాలెం 2 – ఎస్సీ (మ), మహదేవునిపేట – బీసీ (జ), శాయిన్‌పల్లి – బీసీ (జ), మమ్మాయిపల్లి – జనరల్, సల్కర్‌పేట – బీసీ (మ), ఖానాపూర్ – ఎస్సీ (మ), గుడ్లనర్వ – ఎస్సీ (జ), కారుకొండ – ఎస్సీ (జ), వెల్గొండ – ఎస్సీ (జ), వట్టెం – ఎస్టీ (మ) ఉన్నాయి.

నాగర్‌కర్నూల్ (ఎంపీటీసీ)

కుమ్మెర – ఎస్సీ(మ), వనపట్ల – ఎస్సీ(జ), తూడుకుర్తి–1 – జనరల్ (మ), గుడిపల్లి – బీసీ (మ), చందుబట్ల – బీసీ (జ), పెద్దాపూర్ – బీసీ (జ), నల్లవెల్లి – బీసీ (జ), శ్రీపురం – జనరల్, తూడుకుర్తి–2 – బీసీ(మ), మంతటి – జనరల్, గగ్గలపల్లి – జనరల్, పుల్జాలా – ఎస్సీ(జ), గన్యాగుల – బీసీ(మ) 14. పెద్దముద్దునూర్ – జనరల్(మ)

నాగర్‌కర్నూల్ మండల సర్పంచుల..

1. బొందలపల్లి – ఎస్సీ(మ),గగ్గలపల్లి – ఎస్సీ(మ), నల్లవెల్లి – ఎస్సీ(జ), నర్సాపల్లి – ఎస్సీ(జ) , మల్కాపూర్ – బీసీ(మ), వనపట్ల – బీసీ(జ), పెద్దాపూర్ – బీసీ(మ), చందుబట్ల – బీసీ(మ),అవురాసిపల్లి – బీసీ(మ) , కుమ్మెర – బీసీ(జ), గన్యాగుల – బీసీ(జ), గుడిపల్లి – జనరల్, పెద్దముద్దునూర్ – జనరల్(మ), శ్రీపురం – జనరల్(మ), తూడుకుర్తి – జనరల్, వెంకటాపూర్ – జనరల్‌గా ఖరారు అయ్యాయి.

తాడూరు (సర్పంచ్‌లు)

ఆకునెల్లికుదరు– ఎస్సీ (మ), అంతారం– జనరల్, అల్లాపూర్– ఎస్సీ (మ), భలాన్‌పల్లి– బీసీ (మ), చర్ల ఇటిక్యాల – ఎస్సీ (మ), చర్ల తిర్మలాపూర్ – బీసీ(మ), గుంతకోడూరు – జనరల్, గోవిందాయిపల్లి – జనరల్, ఇంద్రకల్ – బీసీ(మ), ఐతోల్ – ఎస్సీ (మ), మేడిపూర్ – బీసీ(జనరల్), పాపగల్ – ఎస్సీ (జనరల్), పాల్మూరు – జనరల్(మ), సిర్సవాడ – బీసీ(మ), తాడూరు – జనరల్ (మ), తుమ్మలసూగూరు – బీసీ(జ), యాదిరెడ్డి పల్లి – బీసీ(మ), యత్మతాపూర్ – జనరల్(మ), పర్వతాయిపల్లి– ఎస్టీ (జ), గుట్టపల్లి – బీసీ(జ), నాగదేవ్‌పల్లి – బీసీ(జ), యంగంపల్లి – బీసీ(జ), ఎటిదార్‌పల్లి – ఎస్సీ (ఉమెన్), లచ్చిరాంతండా – జనరల్

తాడూరు (ఎంపీటీసీ)

తాడూరు – జనరల్ , తిర్మలాపూర్ – బీసీ(జ), సిర్సవాడ – ఎస్సీ (మ), ఇంద్రకల్ – బీసీ(మ), మేడిపూర్ – జనరల్ (మ), అల్లాపూర్ – బీసీ(మ), అంతారం – జనరల్, భలాన్‌పల్లి – బీసీ(జ), తుమ్మలసూగురు – ఎస్సీ (జ), యాదిరెడ్డిపల్లి – ఎస్సీ (జ)



కల్వకుర్తిలో ఎంపీటీసీ రిజర్వేషన్లు

కల్వకుర్తి రూరల్: తాండ్ర, తోటపల్లి, ఎంపీటీసీ బీసీ మహిళకు, పంజుగుల, రఘుపతి పేట, జిల్లెల్ల బీసీ జనరల్‌కు, ఎల్లికల్, గుండూరు జనరల్‌కు, వేపూరు ఎస్సీ మహిళ, మార్చాలా ఎంపీటీసీ జనరల్, కురిమిద్ద జనరల్ మహిళ, తర్నికల్ ఎంపీటీసీ స్థానం ఎస్టీ జనరల్‌కు కేటాయించారు.

సర్పంచ్ స్థానాల వివరాలు

మండలంలోని 24 గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. పంజుగుల, రఘుపతి పేట, సుద్దకల్, ఎల్లికట్ట, కురుమిద్ద, తాండ్ర గ్రామ పంచాయతీలు బీసీ జనరల్, గుండూర్, లింగసానిపల్లి, తురకలపల్లి, జిల్లెల్ల గ్రామ పంచాయతీలు బీసీ మహిళ, వేపూరు, తోటపల్లి ఎస్సీ జనరల్, ముకురాల, బెక్కెర, వెంకటాపూరు గ్రామ పంచాయతీలు ఎస్సీ మహిళలకు, జీడిపల్లి తండా, వెంకటాపూర్ తండా, తర్నికల్ తండా ఎస్టీలకు, జీడిపల్లి, ఎంగంపల్లి, జంగారెడ్డి పల్లి జనరల్, తర్నికల్, మార్చాలా, ఎల్లికల్ జనరల్ మహిళకు కేటాయించారు.

తెలకపల్లిలో 14 ఎంపీటీసీ స్థానాలకు..

తెలకపల్లి : మండలంలో మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలున్నాయి.
తెలకపల్లి 1 – జనరల్, తెలకపల్లి 2 – బీసీ (మ), తెలకపల్లి 3 – జనరల్, గట్టు రాయిపాకుల – ఎస్సీ (మ), గౌరారం – ఎస్సీ (జనరల్), కార్వంగ – ఎస్సీ (మ), చిన్న ముద్దునూర్ – ఎస్సీ (జనరల్), గౌరెడ్డిపల్లి – జనరల్, ఆలేరు – జనరల్, గడ్డంపల్లి – బీసీ (మ), రాకొండ – బీసీ (మ), పెద్దూర్ – జనరల్, వట్టిపల్లి – జనరల్, పెద్దపల్లి – జనరల్‌గా కేటాయించారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్: స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి ఎంపీపీ స్థానం ఎస్సీ మహిళ, జెడ్పీటీసీ స్థానం ఎస్సీ జనరల్, కొల్లాపూర్ ఎంపీపీ స్థానం బీసీ జనరల్, జెడ్పీటీసీ స్థానం బీసీ మహిళ, పెంట్లవెల్లి ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు జనరల్ కేటగిరి, కోడేరు ఎంపీపీ స్థానం బీసీ జనరల్, జెడ్పీటీసీ స్థానం బీసీ మహిళకు, పాన్‌గల్ ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు బీసీ జనరల్ కేటగిరి, వీపనగండ్ల ఎంపీపీ స్థానం బీసీ మహిళ, జెడ్పీటీసీ స్థానం బీసీ జనరల్, చిన్నంబావి ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఎస్సీ జనరల్ కేటగిరిలకు రిజర్వ్ అయ్యాయి.

కొల్లాపూర్ మండలంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఇలా...

కొల్లాపూర్ మండలంలో సర్పంచ్ స్థానాలు అమరగిరి ఎస్టీ మహిళ, అంకిరావుపల్లి జనరల్ మహిళ, బోడబండతండా ఎస్టీ జనరల్, బోయలపల్లె బీసీ మహిళ, చింతలపల్లి బీసీ జనరల్, జవాయిపల్లి ఎస్సీ మహిళ, కుడికిళ్ల బీసీ జనరల్, లచ్చనాయక్ తండా ఎస్టీ జనరల్, మాచినేనిపల్లి ఎస్సీ జనరల్, మొలచింతలపల్లి బీసీ జనరల్, ముక్కిడిగుండం జనరల్ మహిళ, నార్లాపూర్ బీసీ జనరల్, రామాపురం జనరల్, సింగోటం జనరల్, సోమశిల ఎస్సీ మహిళ, తాళ్లనర్సింహాపురం బీసీ మహిళ, ఎల్లూరు ఎస్సీ జనరల్, ఎన్మన్‌బెట్ల బీసీ మహిళ కేటగిరీలకు రిజర్వ్ అయ్యాయి. ఎంపీటీసీ స్థానాలు కుడికిళ్ల బీసీ మహిళ, సింగోటం బీసీ మహిళ, ఎన్మన్‌బెట్ల బీసీ జనరల్, చింతలపల్లి జనరల్, తాళ్లనర్సింహాపురం బీసీ జనరల్, రామాపురం జనరల్, ఎల్లూరు ఎస్సీ జనరల్, బోడబండతండా ఎస్సీ మహిళ, మొలచింతలపల్లి జనరల్ మహిళ, నార్లాపూర్ ఎస్టీ జనరల్ స్థానాలకు రిజర్వ్ అయ్యాయి.

కమిషనర్‌కు వినతి



కొల్లాపూర్: మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావును శనివారం పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు కలిశారు. రాజాబంగ్లా పక్కన ముదిరాజ్ సంఘ భవనం కూల్చివేత, పలు సమస్యలపై చర్చించారు. గతంలో మున్సిపల్ కార్యాలయం నుంచి హైకోర్టుకు తప్పుడు నివేదికలు అందడం వల్లనే ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి వ్యతిరేకంగా ఆదేశాలు వచ్చాయని వివరించారు. వాటిని సరిచేసి కొత్త నివేదికను హైకోర్టుకు అందించాలని వారు కమిషనర్‌ను కోరారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ వారు కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తూర్పు కుమారస్వామి, జూపల్లి నాగేంద్రం, శ్రీనివాసులు, కోట్ల నీరజ, అరుణ, నారాయణ, వేములవాడ రమేష్, మధుసూదన్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



కల్వకుర్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం ఊరుకొండ మండలం కేంద్రంలోని గోదాం వద్ద ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయిల్ సీడ్స్ పథకంలో భాగంగా సబ్సిడీపై మంజూరైన వేరుశనగ విత్తనాలను రైతులకు అందించారు. సత్యనారాయణ రెడ్డి, తిరుపతిరెడ్డి, సీఈఓ వెంకటరెడ్డి, రమేష్ నాయక్ రైతులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట (ఎంపీటీసీ)

బీసీ (జనరల్): మారేపల్లి, తిమ్మాజిపేట, ఇప్పలపల్లి, బీసీ (మహిళ): పోతిరెడ్డిపల్లి, ఎదిరేపల్లి ఎస్సీ (జనరల్): గొరిట,ఎస్సీ (మహిళ): బుద్ధ సముద్రం, ఎస్టీ (జనరల్): మరికల్, ఎస్టీ (మహిళ): చేగుంట, ఓసీ (జనరల్): ఆవంచ, బావాజీపల్లి.

తిమ్మాజిపేట (సర్పంచ్):

బీసీ (జనరల్): అమ్మపల్లి, చేగుంట, మారేపల్లి,కోడుపర్తి, బీసీ (మహిళ): బాజీపూర్, మరికల్, పోతిరెడ్డిపల్లి, వెంకాయపల్లి, ఎస్సీ (జనరల్): అప్పాజిపల్లి, బావాజిపల్లి, ఎస్సీ (మహిళ): గొరిట, నేరళ్లపల్లి, ఎస్టీ (జనరల్): ఎదిరేపల్లి, చంద్రాయన్‌పల్లితండా , హేమ్లానాయక్‌తండా, లక్ష్మణ్‌నాయక్‌తండా , తుమ్మలకుంటతండా, ఎస్టీ (మహిళ): గుమ్మకొండ, మన్యానాయక్‌తండా, బుద్దసముద్రం, రాళ్లచెరువుతండా, ఇప్పలపల్లి, ఓసీ (జనరల్): హనుమాన్‌తండా, ఓసీ (మహిళ): ఆవంచ, పుల్లగిరి, తిమ్మాజిపేట – జనరల్(మ.

స్థానిక సంస్థల రిజర్వేషన్లు

అమ్రాబాద్: అమ్రాబాద్ మండల ఎంపీపీ ఎస్సీ జనరల్, పదర మండల ఎంపీపీ ఎస్టీ జనరల్ కు కేటాయించారు. అలాగే జెడ్పీటీసీ అమ్రాబాద్ మండలం ఎస్సీ జనరల్, పదర మండలం ఎస్టీ జనరల్ కుటాయించారు.

లింగాలలో..

లింగాల: 10 ఎంపీటీసీ స్థానాలకు గాను లింగాల–1(బీసీ జనరల్), లింగాల–2(జనరల్), సూరాపూర్(ఎస్టీ జనరల్), వల్లభాపూర్(బీసీ మహిళ), కోమటికుంట(ఎస్సీ జనరల్), అంబట్‌పల్లి–1(జనరల్ మహిళ), అంబట్‌పల్లి–2(బీసీ జనరల్), రాయవరం(ఎస్టీ జనరల్), దారారం(బీసీ మహిళ), అప్పాయపల్లి(ఎస్టీ మహిళ) కేటాయించారు.

చారకొండ మండలం..

చారకొండ: మండలంలోని మొత్తం ఆరు ఎంపీటీసీ స్థానాలకు గాను చారకొండ–1 బీసీ జనరల్, చారకొండ –2 ఎస్టీ మహిళ, సిర్సనగండ్ల –బీసీ మహిళ, తుర్కలపల్లి బీసీ జనరల్, చంద్రాయన్‌పల్లి– ఎస్టీ జనరల్, జూపల్లి–ఎస్సీ జనరల్.

సర్పంచ్ రిజర్వేషన్లు

మండలంలోని మొత్తం 17 గ్రామాలకు గాను బీసీలు 06, జనరల్ 03, ఎస్టీ 05, ఎస్సీ 03,
చారకొండ–బీసీ జనరల్, తుర్కలపల్లి –బీసీ జనరల్, చంద్రాయన్‌పల్లి–బీసీ జనరల్, రామచంద్రాపురం–బీసీ మహిళ, తిమ్మాయిపల్లి –బీసీ మహిళ, మర్రిపల్లి బీసీ మహిళ, శాంతిగూడెం–జనరల్ మహిళ, అగ్రహారం తండా–జనరల్, గైరాన్ తండా–జనరల్, జేపల్లి–ఎస్టీ జనరల్, కమాల్‌పూర్ –ఎస్టీ జనరల్, సారంబండ తండా –ఎస్టీ జనరల్, ఎర్రవల్లి – ఎస్టీ మహిళ, శేరిఅప్పారెడ్డిపల్లి–ఎస్టీ మహిళ, ఎ జూపల్లి–ఎస్సీ జనరల్, సిర్సనగండ్ల–ఎస్సీ జనరల్, గోకారం–ఎస్సీ మహిళలకు కేటాయించారు.

బడుగు బలహీన వర్గాల కోసం కృషి

అచ్చంపేట రూరల్: బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం బీజేపీ కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం అచ్చంపేటలో బీజేపీ ఆధ్వర్యంలో సేవాపక్షంలో భాగంగా దివ్యాంగులను ఘనంగా సన్మానించారు. గండు శ్రీనివాస్‌గౌడ్, మంగ్యానాయక్, బాలాజీ, శ్రీనునాయక్, శంకర్, మహేందర్, సౌమ్య, తేజస్విని, మహేశ్వరి, వెంకటేష్, రవీందర్, రాజు, మధు, శివ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల నిరసన




అచ్చంపేట రూరల్: న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ట్రైబల్ వెల్ఫేర్ వసతిగృహాల్లో పని చేస్తున్న డెయిలీ వైజ్ వర్కర్లు శనివారం పట్టణంలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. మల్లేష్, సురేందర్, వర్కర్లు వెంకటేష్, నాగమ్మ, రాంలాల్, జయమ్మ, పద్మ, లీల, ధనమ్మ, కాశన్న, దేవుల పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

చారకొండ: మండలంలోని జూపల్లిలో శనివారం భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలను భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ యువజన సంఘం అధ్యక్షుడు రాజు యాదవ్, కార్యదర్శి శ్రీకాంత్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జలియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని, స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో గళమెత్తారన్నారు. సంఘం సభ్యులు మల్లికార్జున్, తిరుపతి, అక్కి పవన్ గౌడ్, అల్లాజి ముదిరాజ్, అంజి, ఆనంద్ గౌడ్, కార్తిక్, శ్రీకాంత్ గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

సీఎం చేతుల మీదుగా నియామకపత్రం



కల్వకుర్తి రూరల్: పట్టణానికి చెందిన మొహరీల్ సాహితి గ్రూప్ –1 పరీక్షలో మల్టీ జోన్ రెండులో 45వ ర్యాంకు సాధించింది. శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా నియామక పత్రం అందుకుంది. తల్లిదండ్రులు రాజ్యలత, వెంకటరమణులు సంతోషం వ్యక్తం చేశారు.


కల్వకుర్తిలో రక్తదానం చేస్తున్న మాజీ చైర్మన్ ఎడమ సత్యం

కొండా లక్ష్మణ్‌బాపూజీకి ఘన నివాళి

నాగర్‌కర్నూల్/కల్వకుర్తి రూరల్/అచ్చంపేట రూరల్: జిల్లాలోని పలు మండలాల్లో శనివారం తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని నిర్వహించారు. కలెక్టరేట్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు కర్నాటి తిరుపతయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అచ్చంపేటలో నిర్వహించిన జయంతి వేడుకలకు పద్మశాలి సంఘం అచ్చంపేట అధ్యక్షుడు కోట కిషోర్ హాజరై మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చి తెలంగాణ జాతిపితగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణం పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 25మంది రక్తదానం చేశారు. కొంగరి రమేష్, వెంకటస్వామి, బోడ సురేందర్, సాక కుమారస్వామి, క్యామ శ్రీరాములు, మేడారం రాజు, రామ్మోహన్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, మేకల రాజేందర్, ఆనంద్ కుమార్, మధు, వెంకటేశ్వర్లు, ముత్యాలు, ప్రసాద్, శ్రీను, అచ్చంపేటలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి శకుంతల, రమేష్, శ్రీనివాసులు, యాదగిరి, పర్వతాలు, సత్యనారాయణ పాల్గొన్నారు.


నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు, అధికారులు

దుర్గామాత నమోస్తుతే

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆరోరోజు శనివారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. జిల్లా కేంద్రంలోని సంతబజార్‌లో దుర్గామాతను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ దర్శించుకున్నారు. కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మన్ననూరులో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో డీఎస్పీ శ్రీనివాస్‌లు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో కాత్యాయనిదేవీగా, కొల్లాపూర్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. కోడేరులో మహిషాసురమర్దినిగా కొలిచారు. బిజినేపల్లి, పెద్దకొత్తపల్లి, తెలకపల్లి, ఉప్పునుంతల, తిమ్మాజిపేట, వెల్దండ, బల్మూరు, లింగాల లలితా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు.


నాగర్‌కర్నూల్‌లో అమ్మవారిని పూజలు చేస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్


కల్వకుర్తిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


మన్ననూర్‌లో అమ్మవారికి దర్శించుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

రాజ్యాంగాన్ని కాపాడాలి



కల్వకుర్తి రూరల్: రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ వీరయ్య కోరారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఎల్ఐసీఈయూ 33వ జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి యూటీఎఫ్ భవనం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య, లక్ష్మణ చారి, హుస్సేన్ పాషా, నాగేష్, స్రవంతి, నిరంజనమ్మ, ఆంజనేయులు, శ్రీనివాసులు, మల్లయ్య, పరుశురాములు, చిన్నయ్య, ఆంజనేయులు, బాల్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, బాలస్వామి, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు మెడికల్ ఆఫీసర్ల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

నాగర్‌కర్నూల్ క్రైం: నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను బస్తీ దవాఖానాల్లో మెడికల్ ఆఫీసర్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిన నియమించేందుకు ఈ నెల 29న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డా. రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు దరఖాస్తుతో పాటు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.

వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసిన జడ్జి

కొల్లాపూర్: పట్టణంలోని విశ్వశాంతి వృద్ధాశ్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ ఉపనిషద్వాణి శనివారం తనిఖీ చేశారు. ఆశ్రమంలో వృద్ధులకు కల్పిస్తున్న వసతులను, భోజనాలను ఆమె పరిశీలించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతుల నాగరాజు, కార్యదర్శి పానుగంటి బాలస్వామి, లోక్ అదాలత్ ఇన్‌చార్జ్ భోగా హరికృష్ణ, పారాలీగల్ వలంటీర్ మధుసూదన్‌రావు ఉన్నారు.




బిజినేపల్లిలో నీట మునిగిన వరి పంట

పొంగిపొర్లిన వాగులు, వంకలు

బిజినేపల్లి: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. పంట పొలాలు నీటి మునిగాయి.

నిలిచిన రాకపోకలు

కోడేరు: బావాయిపల్లి నుంచి పెద్దకొత్తపల్లి వెళ్లే వాగు, ఖానాపూర్‌నుంచి గంట్రావుపల్లి వెళ్లే వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువులు, కుంటల కింద ఉన పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి.

మునిగిన పంటలు

బల్మూర్: భారీ వర్షాల కారణంగా పత్తి, వరి పంటలు దెబ్బతిన్నాయి. పలు గ్రామాల్లో చెరువులు నిండి అలుగులు పారాయి. మండలంలోని అంబగిరి, కొత్తపల్లి, కొండనాగుల, గోదల్ తధితర గ్రామాల్లో మట్టి ఇళ్లు కూలాయి. రహదారులపై చెట్లు పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

విరిగిపడిన కొండచరియలు

అచ్చంపేట రూరల్: వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఉమామహేశ్వరం కొండపై నుంచి కొండచరియలు విరిగిపడ్డాయి. పాపనాశిని గుండం వద్దకు వెళ్లే దారిలో నాగుల విగ్రహాలు ఉన్న చోట ఆకస్మాత్తుగా కొండ చరియలు విరిగిపడ్డాయి.


కూలిన ఇంటిని చూపుతున్న బాధితుడు


నిండుకుండలా బల్మూర్ నల్ల చెరువు

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

కందనూలు: సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలపాలన్నారు. కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి ఉపనిషద్వాణి బతుకమ్మ ఆడారు. కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జడ్జిలు శ్రీదేవి, కావ్యలు హాజరయ్యారు. సిబ్బందితో కలిసి బతుకమ్మను ఆడిపాడారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల మహిళ సమాఖ్య వద్ద, లింగాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. డీఎంహెచ్ఓ రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటదాస్, డాక్టర్ భీమానాయక్, డాక్టర్ తారాసింగ్, వైద్యులు వాణి, ప్రసన్న, రాజగోపాల చారి, డీపీఓ రేణయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, డాక్టర్ నారాయణ స్వామి, డా.నాగరాజు, సీడీపీఓ దమయంతి, తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మ వేడుకలో కలెక్టర్ బదావత్ సంతోష్


కొల్లాపూర్‌లో..